19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 23 ఆగస్టు 2025 పేజీలు : 8

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 22:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత, ఆర్డీవో మధుసూదన్లతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.40లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవనానికి భూమిపూజ చేశారు.ఐతుపల్లి గ్రామంలో నేషనల్ హెల్త్ మిషన్ ద్వారా రూ.20లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో 53 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.16,30,500 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నేరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి

## నాట్య భారతి జాతీయ అవార్డు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 22 :** సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విద్యార్థులకు విస్తృతంగా అవగాహన ఉండాలని, వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాల ను అందించాలని తద్వారా వారు విజయాలను తప్పనిసరిగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించాలని మరియు వాటిలోని విషయాలను సమగ్రంగా తెలియపరిచినట్లైతే ఆసక్తి ప్రదర్శిస్తారని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు విద్యతోపాటు పలు సంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు వాటిలో పాల్గొనుటకై అనేక రకాలుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీలో లో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి నాట్య సింధూరం కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు పాఠశాలకు చెందినటువంటి శాన్విక సాయి, ఐదవ తరగతి, నాట్య భారతి జాతీయ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని వారు తెలిపారు. అవార్డుతో పాటు విద్యార్థినికి పతకం, సర్టిఫికేట్, ట్రోఫీని అందజేయడం జరిగిందని వారు చెప్పారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగినదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

### హుజురాబాద్ నియోజకవర్గంలో

## రసవత్తరంగా సాగుతున్న చేరికల రాజకీయం!

**హుజురాబాద్, చురకలు :** స్థానిక సమరం సమీపిస్తున్న తరుణంలో హుజురాబాద్ నియోజకవర్గంలో చేరికల రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. తాజాగా బీజేపీ లోని ఈటల రాజేందర్ వర్గం నుండి ఓ సింగిల్ విండో చైర్మన్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు. అలాగే జమ్మికుంట మండలానికి చెందిన మాజీ సర్పంచులు కూడా శుక్రవారం హైదరాబాద్ లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు. కాగా దీనికి చెక్ పెట్టె విధంగా బి ఆర్ ఎస్‌లో ఉన్న ఓ సింగిల్ విండో ప్రెసిడెం ట్ కూడా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్, బీజేపీ నేతలను తన పార్టీలోకి లాగాలని చూస్తుండగా.. కాంగ్రెస్ నేత ప్రణవ్ బి ఆర్ ఎస్ నేతలపై గురిపెట్టారు. దీంతో



చేరికల పర్వం నియోజకవర్గ రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**గులాబీ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు**

కాంగ్రెస్ పార్టీలో ఉన్న జమ్మికుంట మండలం తనుగుల మాజీ సర్పంచ్ చిలుముల రామస్వామి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్, శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి, రాచపల్లి సదానందం, జైద శ్రీనివాస్ తదితరులు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ లో చేరారు. కాగా ప్రతిపక్ష బీజేపీలో కాంగ్రెస్ నేతలు చేరడం సంచలనం రేపింది. అంతకుముందు జూపాక సింగిల్ విండో చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు కట్కూరి మల్లారెడ్డి, కోమల్ రెడ్డి, ఆలుమల్ల రాజిరెడ్డి తదితరులు బి ఆర్ ఎస్ లో చేరడం కూడా సంచలనం రేపింది. వీరంతా ఈటల రాజేందర్ అనుచరులు కావడం గమనార్హం. జమ్మికుంట మండలం తనుగుల సింగిల్ విండో చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు, బిజిగిరి షరీఫ్ మాజీ సర్పంచ్ యుగంధర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ సమక్షంలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరారు.ఇదిలా ఉంటె.. నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం కౌశిక్, ప్రణవ్ ఇద్దరూ.. పోటీ పడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని తద్వారా తమ బలాన్ని పెంచుకోవాలని ఆరాటపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికలను మరిపించే విధంగా స్థానిక ఎన్నికల కోసం ఎత్తులూ పై ఎత్తులు వేస్తున్నాడు. దీంతో నియోజకవర్గ రాజకీయం రసకందాయంలో పడింది. కాగా ఈ పోటీలో బీజేపీ వెనకబడిపో తున్నట్లు కనిపిస్తోంది. నియోజకవర్గంలో బండి సంజయ్, ఈటల వర్గాల మధ్య విభేదాల కారణంగా బీజేపీలో అనిశ్చితి నెలకొందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయిస్తుందని రాష్ట్ర ఎస్సి,ఎస్టి, మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. నేరెళ్ల గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పీసీ రోడ్లను. 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను



మరియు 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోవిందు పల్లె గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. నర్సయ్యపల్లె గ్రామంలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, ఎంపిడివో పత్తి రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, ఏఎంసి చైర్పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, నాయకులు జాజాల రమేష్, కాసరపు బాలాగౌడ్, రెడ్డవేని సత్యం. ఇంద్రాల మల్లేశం, కాసరపు రాజాగౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకే

## పల్లె దావఖానాలు

### రూ.1 కోటి 30 లక్షలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 22:** ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వం పల్లె దవాఖానలను ఏర్పాటు చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దావకానాను,మండలంలో పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఆలూరు, వీరాపూర్, ధర్మాజీ పెట్,తాట్లవాయి,కట్కాపూర్, దావన్ పల్లి,వస్తాపూర్,చింతలూరు,బోర్నపల్లి గ్రామాల్లో 1 కోటి 30 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ



నిర్మాణ పనులకు శంకుస్థాపన, ధర్మాజిపెట్, వస్తాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,దశాబ్ద కాలం తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరు తో సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యం లభిస్తుందన్నారు.ఉచిత బస్,కరెంట్, సన్న బియ్యం,రైతు భరోసా,రుణ మాఫీ పంపిణీ చేస్తూ అనేక సంక్షేమ పథకాలను దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేస్తున్నామని అన్నారు.జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్,ఎంపీడీవో చిరంజీవి,డాక్టర్ సతీష్,ఏఈ ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 22 :** రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కోర్టులో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు జగిత్యాల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 17 ఏళ్ల పురాతన కేసు లోక్ ఆదాలత్ లో భాగంగా రాజీ కుదర్చారు. ఈ కేసులో రాజీ కుదర్చడానికి సహకరించిన వాది, ప్రతివాదులు, వారి న్యాయవాదులు మారిశెట్టి ప్రతాప్, మెట్ట మహేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, రాజీకి సహకరించిన సీనియర్ సివిల్ జడ్జి వెంకట్ మల్లిక్ శర్మలను ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అభినందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,లోక్ ఆదాలత్‌తో వందలాది కేసుల్లో పరిష్కారం చూపబడుతుందన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన జువ్వాడి నరసింగరావు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 22 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నరసింగరావు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు కావలసిన నిధులను మంజూరు చేయాలని ఆయన మంత్రికి విన్నవించారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీధర్‌బాబుకు వివరించి, ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కోరుట్ల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని జువ్వాడి నరసింగరావు ఈ సందర్భంగా తెలిపారు.

## మండలంలో పనుల జాతర



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 22 :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండవ విడత పనుల జాతర మండలంలో ప్రారంభించినట్లు ఎంపీడీవో రామిరెడ్డి తెలిపారు. బర్రెల కొట్టాం, గొర్రెల కొట్టా, పౌల్ట్రీ, ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్, కంపోస్ట్ గుంతలను ప్రారంభించారు. కొత్తగా నిర్మాణం చేపట్టే వాటికి భూమి పూజ చేశారు. గ్రామ సభ నిర్వహించి పనుల జాతర లో మంజూరీ కాబడిన పనుల వివరాలు తెలుపుతూ కొత్త గా పనుల మంజూరీ కోసం దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అత్యధిక పని చేసిన వారినుండి ఒకరికి, దివ్యాంగుల నుండి ఒకరికి, మల్టీ పర్పస్ వర్కర్ నుండి ఒకరికి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ , ఎంపీడీవో ఎస్. రాం రెడ్డి , ఎంపీఓ పి.సురేష్ రెడ్డి అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు , డిఆర్డిఓ జిల్లా కార్యాలయ ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఏపీవో యం. వేణు, టి ఏలు గోపి రాజేందర్, గంగరాధ పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మేట్ లు,అన్ని విభాగాల గ్రామ స్థాయి అధికారులు, లబ్ది దారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీనియర్ ఫొటోగ్రాఫర్‌లకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధికమాన్ పూర్ ఆగస్టు 22 :** కమాన్ పూర్ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ వడ్లకొండ తిరుపతిని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల భాగంగా పెద్దపెల్లి జిల్లా నందన గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కమాన్ పూర్ మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు వడ్లకొండ సంపత్ గౌడ్ వడ్లకొండ తిరుపతి గౌడ్ గోస్కుల కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ ప్రధాన కార్యదర్శి లడే రవి ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ కుమార్ జిల్లా రాష్ట్ర అధ్యక్షుడు పోగుల విజయ్ ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ కోశాధికారి అల్లం సతీష్ కమాన్పూర్ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు కొండి అనిల్ గారు కోశాధికారి జంగిలి పోషకాలు గారు ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమాన్ని గురించి సీనియర్ ఫోటోగ్రాఫర్ వడ్లకొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ సంఘం పట్ల గౌరవం విధేయతలో సీనియర్లను గౌరవిస్తూ సంఘమును ఏకతాటి మీదికి తీసుకువచ్చి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కి చదోడు వాదోడుగా ఉంటూ కుటుంబము మాదిరిగా కలిసి మెలిసి ఉంటూ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కూడా తన యొక్క కళాత్మకమైన చిత్రాలను చిత్రగించి భవిష్యత్తులో ఉన్నత స్థాయి ఎదగాలని కోరుకుంటూ ఎన్నో కుటుంబాలకు కుటుంబ భరోసా వల్ల వెలుగు నింపుతున్న సంఘం యొక్క అభ్యుదయానికి పాటుపడుతున్న వంద మందికి సన్మానించడం రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సంఘానికి జిల్లా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

### విజయవంతంగా కొనసాగిన

# ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఆగస్టు 22 :** సామాజిక సమరసత వేదిక, జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవనంలో ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. మనమంతా హిందువులం మనమంతా సోదరులం అనే నినాదంతో ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.. ఇట్టి కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక అఖిలభారత సమర సత కన్వీనర్ శ్యాం ప్రసాద్ సామాజిక సమ సరసత వేదిక అఖిలభారత కళా ప్రముఖ అప్పాల ప్రసాద్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సి లోని 59 కులాల వాళ్ళు ఏదో ఒక సందర్భం లో కలుస్తూ ఉండటం వల్ల, సమరసతా భావం వెల్లి విరుస్తుందన్నారు. ,ఎస్ సి లు,ఇతర కులాల వారి మధ్య అంతరాలు తొలగిపోవాలని ఆశించినట్లుగానే,ఎస్ సి కులాల మధ్య అసమానతలు తొలగించేందుకు కృషి చేయాలన్నారు. కులం పేరుతో పరిహాసాలు ఆడొద్దని,ఎక్కువ తక్కువ భేదాలు చూపొద్దని,ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగించే పదాల విషయంలో జాగ్రత్తలు చెప్పాలని,కష్ట సుఖాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా బెడ ,బుడగ జంగం,.మాల జంగం, మోచి, .వాల్మీకీ,.మాదిగ,మాల,.గోసంగి,.నేతకాని,. మిథుల అయ్యవార్లు, .చిందు,. పెద్దమ్మల వాళ్ళు,.మాష్టి మొదలైన కుల పెద్దలకు సన్మానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రామారావు,ఎస్ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు దావు సంతోష్, జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, ఎస్ సి పరిరక్షణ సమితి కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి

# అమ్మ పరివార సంస్థ చేయుత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) ఆగస్టు 22 :** అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్విరామంగా నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఓ నిరుపేద కుటుంబానికి శుక్రవారం చేతనందించడం జరిగింది.స్థానిక గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన కీశే: కామెర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, నిరుపేదలైన వారి కుటుంబ పరిస్థితిని అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థకు స్థానికులు తెలపడంతో,ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ దాత అఖిలేష్ సౌజన్యంతో, “గిఫ్ట్ ఎ స్మైల్” కార్యక్రమంలో భాగంగా ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం మరియు సుమారు రూ.3,000 విలువైన కిరాణా సరుకులు అందజేయడం జరిగింది. ఆ కుటుంబానికి ప్రతినెల నిత్యవసర సరుకులు అందజేస్తామని, రాజయ్య కుమారుని విద్యాభ్యాసానికి తప్పక చేయూతను అందిస్తామని ఆ కుటుంబానికి అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు నాగరాజు భరోసానందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఇలాంటి సహాయం అందించడం ద్వారా సమాజంలో మానవత్వం నిలబెట్టడమే తమ లక్ష్యమని అమ్మ పరివార్ ప్రతినిధులు తెలిపారు.అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ నిరుపేదలకు, వృద్ధులకు, అనాథలకు ఆపదలో అండగా నిలబడుతుంది. సమాజంలో ఎవరు ఇబ్బందుల్లో ఉన్నా, అటువంటి వారిని ఆదుకోవడం మా ప్రధాన కర్తవ్యమని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పారిపల్లి రాజు, మంద రవి, కరణ్ మరియు పలువురు సేవా కార్యక్రమ సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**-మెట్‌పల్లి సిఐ వి అనిల్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (22) :** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని మెట్ పల్లి సిఐ వి అనిల్ కుమార్ సూచించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డియస్పి రాములు ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్ర వారం గణేష్ మండపాల నిర్వాహకుల కు ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్,ఎంపిడిఓ మహమ్మద్ సలిం, ఇబ్రహింపట్నం ఎస్ ఐ అనిల్,విద్యుత్ ఎఇలు సతిష్,కె ప్రశాంత్‌ల సమక్షంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండపం ఎర్పాటులో విధ్యుతును సంబదిత అదికారుల సుచనతో ఎర్పాటు చేసుకోవలని,గణేష్ మండపాల నిర్వాహకులు ఎలాంటి ట్రాఫిక్ అంత రాయం ఏర్పడకుండా మంటపాలను ఏర్పాటు చేసుకోవాలని,గణేష్ నిమజ్జనం రోజున టపాసులు పేల్చరాదన్నారు. గణేష్ మంటపాల నిర్వాహకులు గ్రామ పంచాయతీ లలో,పోలిస్ స్టేషన్ లలో అనుమతులు తీసుకోవాలని సుచనలు చేశారు.వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్, పోలీసు సిబ్బంది గణేష్ మండప నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**-తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఆగస్టు 22 :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు క్యాబినెట్ మంత్రులకు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఉపాధ్యా యులు కార్మికులు మరియు పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ శుక్రవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన రెండో పిఆర్‌సిని వెంటనే మంజూరు చేయాలి ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఐదు డిఏలు సరెండర్ లీవ్ మెడికల్ బిల్స్ జిపిఎఫ్ పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవ్వడానికి వచ్చింది అప్పటినుండి ఇప్పటివరకు ప్రభుత్వం ఉద్యోగుల తరపున జేఏసీ ఉద్యోగ సంఘాల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు బిల్లులు మంజూరు చేయకపోవడం పదవి విరమణ పొం దిన ఉద్యోగులందరూ ఉద్యోగ సంఘాల పై తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చింది అలాంటి పరిస్థితులు తెలంగాణ రాష్ట్రం లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అనేక రకాల బిల్లులు ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో ఉన్నాయి ఆ యొక్క బిల్లులు మంజూరు చేయాల ని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ మంత్రులకు మరియు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల జేఏసీ ఉద్యోగ సంఘం నాయకులు కలిసి ఎన్నిసార్లు రిప్రజెంటేషన్‌లు ఇచ్చినప్ప టికీ ఇప్పటివరకు ప్రభుత్వం వద్ద నుండి స్పందన రాకపోవటంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులందరూ ఒక సమావేశం ఏర్పాటు చేశారు.ఆ సమావేశంలో ప్రభుత్వానికి పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదు ఇలాంటి తరుణంలో దాదాపు కొన్ని లక్షల మంది ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు అందరూ సమస్యలు పరిష్కరించాలని గనుక రోడ్లపై వచ్చినట్లు అయితే అప్పుడు ప్రభుత్వ కార్యాలయం నందు పనిచేసే వ్యక్తులు ఎవరూ లేక ప్రభుత్వం ఇబ్బందుల పాలు కాకముందే ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల పెండింగ్ బిల్లు లను ఐదు డి ఏ లు రెండవ పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ మెడికల్ బిల్లులు సరెండర్లు లీవ్ పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల వారి యొక్క బిల్లులను వెంటనే తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క క్యాబినెట్ మంత్రు లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు చొరవ తీసుకొని సమస్యల పరిష్కారం కొరకు వెంటనే తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులను ఇచ్చి వెంటనే పెండింగ్లో ఉన్న అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పల్లెలో ఉపాధి పనుల జాతర



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి, బర్డిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటికోండా పుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఎర్రపుర్,ఇబ్రహింపట్నం,కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో శుక్రవారం ఉపాధిహామి పనుల జాతర కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా ఎర్దండి గ్రామంలో 2పశువుల షెడ్‌లను ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం సిబ్బందితో కలిసి ప్రారంభో త్సవం చేశారు.అనతరం గ్రామ సభ సమావేశం జరుపుకొని పనుల జాతర యొక్క పనుల గూర్చి వివరించి, 100 రోజుల ఉపాధి హామీ పనులు చేసిన ఉత్తమ కూలీలకు సన్మాన కార్యక్రమం, కొత్త పనుల మంజూరి పత్రాలు అందచేశారు.ఈకార్యక్రమం ఏపీఓ కొమురయ్య,టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శిలు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు మహిళలు పాల్గొన్నారు.

# డివైడర్లను తొలగించాలని వినతి



**చురకలు విలేకరి,కోరుట్ల ఆగస్టు 22 :** హాజీపురా ప్రాంతంలోని అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్లు స్థానిక ప్రజలకు వాహన దారులకు గణనీయమైన అసౌకర్యం కలిగిస్తున్నాయని, డివైడర్లను తొలగించాలని స్థానిక నాయకులు మున్సిపల్ కమిషనర్ కు శుక్రవారం వినతిపత్రం అందించారు.ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూఈ డివైడర్ల కారణంగా రోడ్డును దాటడం పాదచారు లకు ప్రమాదకరంగా మారిందని, వాహనాలు అత్యవసరంగా మలుపు చేయాల్సిన సందర్భాల్లో కూడా ఇబ్బం దులు ఎదురవుతున్నాయ న్నారు.ఇటీవల స్కూల్ బస్సు ప్రమాదానికి గురై కరెంట్ ట్రాన్స్ఫార్మర్‌ను ఢీకొన్న సంఘటన చోటుచేసుకుందని, స్కూల్ పిల్లలను తీసుకువెళ్లే ఆటోలు, బస్సులు, వృద్ధులు, అలాగే అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలకు రాంగ్ రూట్‌లో ప్రయా ణించక తప్పకపోవడం వల్ల ఇది తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. ఈ డివైడర్లను తొలగించే అవకాశం గురించి పరిశీలించి, ప్రజల భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, వార్డు కాంగ్రెస్ ఇంచార్జ అబ్దుల్ ముజ్బిత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకొండ గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆరేపల్లి సుమలత , తోకల లక్ష్మి,గడ్డం దివ్య లబ్ధిదారులు మాట్లాడుతూ మేము మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత బిల్లు గురువారం మా ఖాతాలో జమ చేసినందుకు పేదింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ,కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు,రాష్ట్ర పీసీసీ నాయకులు కృష్ణారావు కు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలోఎంపీటీసీ పోనకంటి వెంకట్, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు బినుక రాధా, కాంగ్రెస్ నాయకులు దొంతుల శివకుమార్, బినుక అనిల్ , గడ్డం గంగారెడ్డి తోకల రాజన్న, తోకల రమేష్ ,ముద్దం సాయి రెడ్డి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్యవర్గ సభ్యునికి సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (22) :** జగిత్యాల జిల్లా మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులుగా గత కొన్ని రోజుల క్రితం ఎన్నికైన డబ్బా గ్రామానికి చెందిన రాడే శ్రీనివాసును ఎల్ఐసి,స్టార్ ఏజెంట్ హెల్త్ అడ్వైజర్ దేశెట్టి జీవన్ శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మున్నూరు కాపుల ఐక్యతకు తన వంతు కృషి చేయాలని జీవన్ కోరారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకులు సాధన చిన్నారెడ్డి,తేలు రమేష్,రాడే అశోక్,కంఠం ఏసుదాసు, అడప అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# "డిగ్రీ" విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 22 :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వచ్చే నెల 10 వ తేదీన "సత్యసాయి సేవా సమితి" ఆధ్వర్యంలో "వ్యాసరచన" పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలను విజయవంతం చేయాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కే.వేంకయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు.మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో శుక్రవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ,సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియంలలో "భవిష్యత్తు కోసం ప్రస్తుతం మనం ఏమి చేయాలి"( ది ఫ్యూచర్ డిపెండ్స్ అపాన్ వాట్ వి డు ఇన్ ద ప్రెజెంట్) అన్న శీర్షికపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలు ఉదయం 11 గంటల నుంచి 11.45 నిమిషాల వరకు జరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ – కళాశాల విద్య కమీషనర్ (సీ సీ ఈ) శ్రీమతి శ్రీ ఏ.దేవసేన మరియు సీసీఈ జాయింట్ డైరెక్టర్ ఆచార్య డీ ఎస్ ఆర్ రాజేందర్ సింగ్ లు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.కళాశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు ఈ బహుమతులను ప్రదానం చేస్తున్నారని ఆయన వివరించారు. మానవ విలువలను పెంచడం కోసమే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొంటూ "సత్య సాయి సేవా సమితి" స్పష్టంగా ప్రకటించిందని ఆయన గుర్తు చేశారు. ఈ పోటీలలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు. ఇతర సమాచారం కోసం 98493 94561 నెంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కళాశాల కామర్స్ హెచ్.ఓ.డి ఏ.మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, దశరథం, బోధనేతర సిబ్బంది లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, లింగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ తీర్మానం లేకుండా పనులు ఎలా కేటాయిస్తారు

**చురకలు విలేకరి, రాయికల్, ఆగస్టు 22 :** ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీ అభివృద్ధికి మంజూరైన నిధులు గ్రామసభ తీర్మానం మేరకే గుత్తేదారుకు పనులు కేటాయించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజ రెడ్డి అన్నారు.రాయికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సి.ఆర్.ఆర్ ఎస్సి-సబ్ ప్లాన్ ఈజీఎస్ కింద మంజూరైన పనులను గ్రామసభ నిర్వహించకుండా తీర్మానం లేకుండా ఇతర గుత్తేదారులకు పనులు అప్పగించవద్దని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో చిరంజీవికి వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. గ్రామపంచాయతీకి



వచ్చిన నిధులను సర్పంచుల హయాం లో పనులు చేపట్టే వారని ప్రస్తుతం సర్పంచుల పదవీకాలం లేనందుల గ్రామసభల తీర్మానం మేరకే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామసభల తీర్మానం లేకుండా గుత్తేదార్లకు పనులు ఎలా కేటాయిస్తారని మండిపడ్డారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎవరికి నచ్చిన వ్యక్తి ఉంటే వారికి ఇవ్వడం జరుగుతుందని అలా చేస్తే బాధ్యతరాహిత్యం కింద వస్తుందని అధికారులను ప్రశ్నించారు. పనుల్లో నాణ్యత ప్రమాణ లోపం లేకుండా గ్రామ సభల తీర్మానం మేరకే పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,తంగెళ్ల రమేష్,కోసరి మహేష్, అత్తినేని గంగారెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,తలారి రాజేష్,చింతల పెల్లి గంగారెడ్డి,రాజు రావు,ఎంబారి వెంకటేష్,మండ రమేష్,జలపతి, నారాయణ, సంతోష్, సాగర్,ప్రసాద్, రవీందర్,మోహన్ రెడ్డి, జగదీశ్వర్, అశోక్,వెంకటేష్,పరచ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 22 :** సనాతన ధర్మ ప్రచార సమితి, కోరుట్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ముందుగా గోపూజ, అన్నపూర్ణ దేవి పూజ అనంతరం జరిగిన అన్న సంతర్పణలో పట్టణం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ నేతృత్వంలో



స్థానిక అర్చకులు భానుమూర్తి, దివాకర్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించారు.సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పుణ్యఫలాన్ని పొందారు.ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన భారత సంప్రదాయంలో భాగంగా పితృ దేవతల సంతృప్తి,సమాజంలో భక్తి భావం పెంపొందించే ప్రయత్నంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అమావాస్య రోజున కొనసాగుతాయన్నారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, సభ్యులకు,సేవలో పాల్గొన్న భక్తులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్,బట్టు హరికృష్ణ, ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్,కన్వీనర్ శివకుమార్, నిర్వాహకులు రమేష్,చిన్నరాజన్న,శివ ప్రసాద్,మహేందర్,సదాశివ్, రాజ లింగం,రమేష్,కట్కం రంజిత్, మహేష్, కొండబత్తిని, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల తరలింపులో

# అవరోధం లేకుండా పటిష్టమైన జాగ్రత్తలు

**-మల్లాపూర్ ఏడీఈ దురిశెట్టి మనోహర్**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (22) :** వినాయక విగ్రహాల తరలింపులో అవరోధం లేకుండా పటిష్టమైన జాగ్రత్తలు తిసుకుంటున్న మనీ జగిత్యాల జిల్లా మల్లాపూర్ ఏడీఈ దురిశెట్టి మనోహర్ పెర్కోన్నారు.శుక్ర వారం ఇబ్రహింపట్నం మండల శివారు లో మేడిపల్లి జాతీయ రహదారి వెంట ఎత్తు తక్కువగా ఉన్న లైన్లలో 9.1మీటర్ల స్తంభాలు వేసి బారీ వినాయక విగ్రహాల తరలింపులో ఎలాంటి అవరోధం లేకుండా పటిష్టమైన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని మల్లాపూర్ ఏడీఈ మనోహర్ తెలిపారు.ప్రతీ రోజు కోరుట్ల నుండి మేడిపల్లి మీదుగా నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, మెదక్ తదితర జిల్లాలకు మరియు మహారాష్ట్ర నుండి నాందేడ్, ఔరంగాబాద్ వరకు వినాయక విగ్రహాలు తరలి వెళు_న్నాయి.బారీ విగ్రహాల తరలింపులో నిర్వాహకులకు నిత్యం స్థానిక సిబ్బంది అందుబాటులో ఉంటూ, మేడిపల్లి ఏఈ ప్రశాంత్ కుమార్ పర్యవేక్షణలో జాతీయ రహదారి వెంట యుద్ధ ప్రాతిపదికన 9.1 మరియు 11మీటర్ల ఎత్తయిన స్తంభాలు ఏర్పాటు చేసి మార్గం సుగమం చేస్తున్నారు. విగ్రహాల రవాణా సమయంలో మరియు మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా



అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రతీ వాహనం వద్ద నిర్వాహకులకు ఒకటికి రెండు సార్లు బోధిస్తున్నారు.

# నూతన ఆలయ కమిటీ ఏర్పాటు

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 22 :** పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా జిల్లా ధనుంజయ్ నియమితులయ్యారు. అలాగే డైరెక్టర్లుగా అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవికుమార్, అందె సురేష్, రుద్ర సురేష్ నియమించారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సంఘ అధ్యక్షులు, కార్యవర్గం, కుల పెద్దలు,



సభ్యులు,భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో జరిగే ఉత్సవాలు, పండగలు నిర్వహించడమే కాకుండా కొత్త ఉత్సవాలు,అభివృద్ధి కార్యక్రమాలను కమిటీ సహకారంతో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు కటుకం వినయ్‌కుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కోశాధికారి అందె రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రాంచందర్, అంగరి రామకృష్ణ, చెన్న శ్రీనివాస్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్, గాజుల మధు, పద్మశాలి యువత తరపున అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్, కస్తూరి కళాధర్, కటుకం శివకుమార్, బైరి ఆనంద్, బాసని రాజు, దైవశెట్టిలు లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ సలీం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని వడ్డెర కాలనీ లోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనంను ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం తనిఖీ చేశారు.విధ్యర్థులకు వండే వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని పిల్లలకు మెనూ ప్రకారంగా భోజనం అందించాలని నిర్వహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజ బహదూర్ వెంకటరామా రెడ్డి జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 22 :** మెట్ పల్లి డివిజన్ రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో రెడ్డి హాస్టల్ వ్యవస్థాపకులు రాజ బహదూర్ వెంకటరామా రెడ్డి జయంతి సందర్భంగా ఈరోజు మెట్ పల్లి పట్టణంలోని ఆయన విగ్రహానికి మెట్ పల్లి డివిజన్ రెడ్డి సంఘాల తరఫున ఈరోజు ఆయనకు ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరి మహేందర్ రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి,పీసు రాజేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,అంజయ్య రెడ్డి,రవీందర్ రెడ్డి , గంగాధర్ రెడ్డి,విజయ్ రెడ్డి,శంకర్ రెడ్డి,చిరంజీవి రెడ్డి,మోహన్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి ,రాకేష్ రెడ్డి,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి పట్టణంలోని ఆరోరా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 22 :** పట్టణంలోని ఆరోరా కళాశాల లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ( ఆర్ డి ఓ) నక్క శ్రీనివాస్ గారు, మరియు మాజీ బీసీ కమిషనర్ బి ఎస్ సి రాములు, మరియు డిస్టిక్ కో ఆర్డినేటర్ రజిని దాసరి I . మరియు కళాశాల డైరెక్టర్లు రాజేందర్ రావు మరియు కోరేపు రవి మాజీ సర్పంచ్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మరియు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు వారిని ఉద్దేశించి వచ్చిన ప్రముఖులు విద్యార్థిని విద్యార్థులతో దేశ ప్రగతి ముడిపడి ఉందని ఆర్‌డిఓ నక్క శ్రీనివాస్ మాట్లాడడం జరిగింది.అలాగే స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించడం జరిగింది విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణతో ఎన్నో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేయాలని ఆకాంక్షించారు అలాగే కళాశాల పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.



# ప్రణాళికబద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 22 :** పెద్దపల్లి నియోజకవర్గం లోని సుల్తానాబాద్ పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శుక్రవారం ప్రణాళికబద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని జెడ్పి బాలురు హై స్కూల్ లో రూ .32 లక్షలతో ఆధునికరించిన గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ లో రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు.



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే పట్టణంలో సుల్తానాబాద్ ప్రభుత్వ హై స్కూల్ రూ.1 కోటి 50 లక్షలతో కొత్త భవనానికి శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. ప్రైవేట్ స్కూళ్ల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాభ్యాసం చేస్తున్నారని,దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే పట్టణంలో 15కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి శాంతినగర్ వరకు రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా 63 లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి షెటర్స్ కొత్త వాటిని నిర్మిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే రూ.4 కోట్ల తో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మించనున్నట్టు తెలిపారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, డి దామోదర్ రావు, పన్నాల రాములు, ఉస్తేం గణేష్,కుమార్ కిషోర్, పన్నాల రాములు, కందుకూరు ప్రకాష్, ముస్త్యాల రవీందర్, పోచం, కె. ప్రకాష్ రావు,హౌసింగ్ పీడీ రాజేశ్వర్ రావు, ఎంపీడీవో,దివ్య దర్శనం, ఎంఈఓ, రాజయ్య,హెడ్మాస్టర్లు,రత్నాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ జేఈ,సచిన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులంటేనే పలువురికి ఆదర్శం

**-మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య**

**-శ్రావణ చివరి శుక్రవారం నాయకమ్మతల్లికి ప్రత్యేకపూజలు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 22 :** మున్నూరు కాపులంటేనే పలువురికి ఆదర్శమని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అన్నారు.గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపుల కుల దైవమైన నాయకమ్మకు శ్రావణ చివరి శుక్రవారం మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం జిల్లా



అధ్యక్షులు బొప్ప దేవయ్య మాట్లాడుతూ మున్నూరు కాపులు అంటేనే రైతులు,,,,, రైతులంటేనే,,,,,,,మున్నూరు కాపులని కష్టపడి వ్యవసాయం చేస్తూ నలుగురికి అన్నం పెట్టే వారు నలుగురిని కలుపుకుని పోయేవారు అవుతున్నారన్నారు. నాయకమ్మ తల్లి మున్నూరు కాపులతో పాటు అందరిని చల్లంగా చూడాలని ఆయన వేడుకున్నారు.అనంతరం మాజీ జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ లక్ష్మణ్ మాట్లాడారు.మున్నూరు కాపు కుల సంఘాలకు చెందిన మహిళలు సామూహికంగా వారి వారి ఇండ్ల నుండి నాయకమ్మ గుడికి వచ్చి కొబ్బరి కాయలు కొట్టి మంగళ హారతులతో నాయకమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు.మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు.కుల సంఘాలకు చెందిన మహిళలు మగ వారు సామూహికంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంభీరావుపేట మాజీ జెడ్పిటిసి కోమిరిశెట్టి విజయ లక్ష్మణ్,జిల్లా ప్రచార కార్యదర్శులు బండారి బాల్రెడ్డి,ఇప్పపూల లక్ష్మణ్,రాష్ట్ర కమిటీ నాయకులు సురేష్‌లు నాయకమ్మను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బిక్షపతి,ప్రధాన కార్యదర్శి ఆయిలేని కిరణ్‌బాబు,ప్రశాంత్, అడవయ్య,రాజు,మాజీ మండల అధ్యక్షులు, కొమ్మిశెట్టి లక్ష్మణ్, బోయినగారి శీను, మాజీ జెడ్పిటిసి, కొమ్మిశెట్టి విజయ, మాజీ మండల అధ్యక్షుడు, కూర సురేష్, రెండు సంఘాల అధ్యక్షులు మల్లేశం సార్, ప్రధాన కార్యదర్శి, గంట శీను, మాజీ సర్పంచ్,, అక్క పెల్లి బాలయ్య మునూరు కాపు సంఘం నుండి, అధ్యక్షులు, వదిన బోయిన గారి లింగం, మేకప్తి భాను, శంకరయ్య,, బోయిన గారి శంకర్, నాంపల్లి, అక్క పెల్లి రవి, నాగరాజు, చిలక నందన్, వేషాల రామచంద్రం, రమేష్, దేవయ్య, శంకర్, లు మున్నూరు కాపు కులస్తులు మహిళలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం సత్యాగ్రహ దీక్ష

**-ఈనెల 25న హైదరాబాద్‌లో దీక్షలో ఆర్.కృష్ణయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి),ఆగస్టు 22 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని జాతీయ



బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ కోరారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు బీసీ సంఘం నాయకులతో కలిసి సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్,తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు.అయినప్పటికీ,ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు.42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని,అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని మించి రిజర్వేషన్లు కల్పించేందుకు గల చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాలను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్,జిల్లా యూత్ అధ్యక్షులు నోమూరి శ్రీధర్,జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్,జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ,బింగి రాజు,మల్యాల సంజీవ్,కందుకూరి సత్యనారాయణ,శేఖర్ గౌడ్,బొమ్మకుంట రవి, రంగు రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలకు గురికాకండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 22 :** ఆన్లైన్ మోసాలకు గురికావద్దు అని షీ టీం ఇన్చార్జి మౌనిక అన్నారు. శుక్రవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి, హనుమాన్ నగర్ లోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ మౌనిక మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ శ్రీధర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో వ్యాపారుల నిరసన

**-మార్వాడీల వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలంటూ తాసిల్దార్‌కి వినతిపత్రం**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 22 :** ఓయూ జేఏసీ పిలుపు మేరకు "మార్వాడి హటావో తెలంగాణ బచావ్" కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల వ్యాపారవేత్తలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ప్రదర్శించి కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.వ్యాపారవేత్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేపట్టి స్థానిక వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం, వెండి, రాగి, ఇత్తడి, ఇనుము, ఫర్నిచర్, ఎలక్ట్రానికల్ వస్తువులు తదితర రంగాల్లో నాణ్యత లేని డూప్లికేట్ వస్తువులు సరఫరా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మార్వాడీల వ్యాపారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,తెలంగాణ వ్యాపారులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా అనుపమ

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు22 :** వీణవంక మండలానికి నూతనం గా తహశీల్దార్ గా అనుపమ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.అనంతరం శాలువాతో సన్మానిం చారు.ఈ సందర్భంగా తహశీల్దార్ అనుపమ మాట్లాడుతూ..



మండల ప్రజలు, రైతులు భూ సమస్యలు ఉంటే నేరుగా రెవెన్యూ కార్యాలనుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. దళాలను నమ్మి మోసపోవద్దని మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్, ఆర్ఐలు రవి, నర్సన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ

**-ఘనంగా కుంకుమ పూజలు**

**-అమ్మ వారికి ఓడిబియ్యం సమర్పించిన మహిళలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 22 :** మహిళలు, భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకోగా ఆలయాలు శ్రావణ శుక్రవారం శోభను సంతరిం చుకున్నాయి.జగిత్యాల రూరల్ మండలం పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఓడిబియ్యం సమర్పించారు.శ్రీ లలితామాత ఆలయం లో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్రనామ పారాయణం గావించి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల భజనలతో ఆలయం లలితామాతనామ స్మరణతో మారుమ్రోగింది.లలితమాత ఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసి పోయింది.అనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించగా భక్తులు స్వీకరించారు.జగిత్యాల పట్టణం చింతకుంట వద్ద శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో ధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో మాతలు అమ్మవారికి కుంకుమ పూజలు చేసి, పంచామృతాలతో అభిషేకం చేసి, లలితాసహస్ర నామ పారాయణం చేశారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, చీరను ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించారు.అష్టలక్ష్మి దేవాలయం,శివాలయం, సహస్రలింగాల దేవాలయం, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఎన్నం కిషన్ రెడ్డి,రమేష్ రెడ్డి, ఉటూరి కళ్యాణి, అర్చన, రంగ ప్రసన్న, ఆడెపు వనజ, అపర్ణ, పెద్ది అశ్విని,గట్టు భాగ్యలక్ష్మి, మహేందర్, రాజేష్, వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, అర్చకులు అజయ్ శర్మ,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, గీత, సంధ్య, జయ శ్రీ, అన్నపూర్ణ, తార, సుజాత, రమాదేవి, పుష్ప లత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతరలో పాఠశాల వంటశాలకు భూమి పూజ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి పనుల జాతర సందర్భంగా శుక్ర వారం 5 లక్షల వ్యయంతో వంట శాల నిర్మాణానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి,వెల్గ టూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్స న్ గుండాటి గోపిక తో కలిసి భూమి పూజ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చి ఉపాధి పనుల జాతర కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. 10 లక్షలతో నిర్మించి న సీసీ రోడ్ ప్రారంభించారు. 20 లక్షల నిధులతో నిర్మిస్తున్నగ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలిం చారు. పనుల జాతర గ్రామ సభ లో ఎంపీడీఓ, మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ వర్కర్లు, హరితాహారం పనులను సక్రమంగా నిర్వహిం చినచంద్రశేఖర్, రాజేశ్వరి,శైలజ,లక్ష్మిలను సన్మానించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ గొల్లతిరుపతి,పంచా యతీ రాజ్ ఇంజనీర్ రాజు, ప్రధానోపాధ్యా యులు,ఏపీవో అనిల్, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, ప్రజా ప్రతినిధులు , గ్రామ ప్రజలు అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ యంత్రాంగం విఫలం



**-మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, ఆగస్టు 22 :** పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ యంత్రాంగం విఫలమవు తుందని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గోవిందులపల్లె 6వ వార్డులో స్థానిక నాయకులతో కలసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీలు శుభ్రం చెయకపోవడంతో, ఇంటింటా చెత్త సేకరణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణంలో పారిశు ద్ధ్య పనులు సరిగా జరగకపోవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని, ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి పట్టింపులేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జగిత్యాల మున్సిపల్ యంత్రాంగం స్పందించి తక్షణమే జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతల గంగాధర్, నీలి ప్రతాప్, ప్రణయ్, మొగిలి శ్రీను, సంపత్, కరుణాకర్, రాజు, రమేష్, నరేష్, భూమేష్, తిరుపతి, మోహన్, కృష్ణ, హర్షిత్, మణిదీప్, లక్ష్మి, శారద, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రోత్సవాలు జరుపుకోవాలి



**-మెట్‌పల్లి డిఎస్పీ రాములు**

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 22 :** భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రోత్స వాలు జరుపుకోవాలని మెట్పల్లి డిఎస్పీ రాములు అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని వాసవి గార్డెన్లో పలు శాఖల అధికారులతో కలసి గణేష్ మండప నిర్వహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రాములు మాట్లాడుతూ గణేష్ మండప నిర్వహకులు తెలంగాణ పోలీస్ పోర్టల్లో తప్పక అనుమతులు తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాలను ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడకుండా ఏర్పాటు చేయాలని, స్థల యాజమాని లేదా సంబంధిత శాఖల అధికారులతో అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అనుమతితోనే విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి 10 వరకే లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉందని, మండప నిర్వహకులు నిత్యం మండపాల వద్ద ఉండాలన్నారు. డిజెలకు అనుమతి లేదని. గణేష్ నవరాత్రోత్సవాలకు పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, తహసీల్దార్ కృష్ణ చైతన్య, కమిషనర్ గుండా రవీందర్ గౌడ్, ఎస్ఐ చిరంజీవి, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరురా పనుల జాతర

**-పశువుల పాకలు ప్రారంభోత్సవాలు**



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 22 :** మల్లాపూర్ మండలంలో ఊరురా పనుల జాతర కార్యక్రమాలు ఉపాధి హామీ పనులను శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపిడివో శశి కుమార్ రెడ్డి సిరిపూర్ గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుంచి మంజూరు చేసి నిర్మించుకున్న మూడు పశువుల పాకలను ప్రారంభించారు. మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు, భూమి పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పనుల జాతరలో ఆయా గ్రామాల్లో గ్రామసభను నిర్వహించి, మంజూరైన పత్రాలు లబ్దిదారులకు అందజేశారు. అలాగే ఆయా గ్రామాల్లో ఉత్తమ పారిశుద్ధ్య సేవకులకు, దివ్యాంగులకు, హరిత సంరక్షకులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి జరుపుల రవిందర్, మాజి సర్పంచ్ నల్లా బాపురెడ్డి, మాజీ ఎంపిటిసి ఏనుగు రాం రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పెంట శ్రీనివాస్, ఏనుగు లక్ష్మారెడ్డి, సోమా నాగార్జున రెడ్డి, బద్దం శేఖర్, దామెర రాజశేఖర్, మిల్కా నవీన్, కళ్లెం నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 22 :** అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి పట్టణ రైతులు శుక్రవారం ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ పట్టణ శివారు వెంకట్రావుపేట రేగుంటలో ఉన్న తమ పొలాల తోవలో గుండు గుట్టలను నిత్యం జెసిబి లతో కొంతమంది గ్రూపులుగా ఏర్పడి నిత్యం మూడు నాలుగు జెసిబిలు 20 పైగా ట్రాక్టర్లతో మొరం తరలిస్తున్నారని,ఈ అక్రమ మొరం తీసుకెళ్లేటప్పుడు అతివేగంగా రావడం రాత్రి ట్రాక్టర్లు తిరగడం పంట పొలాలు వెళ్లే దారి పూర్తిగా ధ్వంసం అయిందని, అనుభవం లేని లైసెన్స్ లేని డ్రైవర్లతో వంట పొలాల్లో ట్రాక్టర్లు దించడం దీని ద్వారా పంటలు ధ్వంసం అవుతున్నాయన్నారు. ఇంతకుముందు తహసీల్దార్ కు మొరము తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చిన వారు పట్టించుకోలేదని, మొరం డిమాండ్ ఎక్కువ ఉండడంతో జెసిబిల ద్వారా గుండు గుట్ట నుండి తీసుకొచ్చి డ్రంపులు చేస్తూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని, ప్రస్తుతం గుండు గుట్ట కనుమరుగవుతూ ఉన్నదని అధికారులు మాకేం పట్టింపులేనట్టు వ్యవహారిస్తున్నారని, తాము పంట పొలాలకు వెళ్లి కెనాల్ దారిలో అక్కడి కాలనీవాసులు కెనాల్ వెంట సిసి రోడ్డుపై జెసిబి లు ట్రాక్టర్లు మిల్లర్లు కార్లు అన్ని రోడ్లపై నిలుపుతున్నారని, బండ్లను తీయమంటే వారు బెదిరిస్తూ భయంతో గురి చేస్తున్నారని తమ సమస్యలకు వెంటనే పరిష్కరించాలని అక్రమ మొరంపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెట్టి లింగం,ఒజ్జల బుచ్చిరెడ్డి, ఎర్రోళ్ల హనుమాన్లు, ఆకుల నరేష్, నారాయణ, బొడ్ల ఆనంద్, ఒజ్జల శ్రీనివాస్, కురుమ సాయిలు, లక్ష్మణ్, యమ రాజయ్య, అరిగేలా లక్ష్మణ్, జెట్టి శ్రీనివాస్, బాలరాజు, సంజీవ్, గంగారెడ్డి, సురేష్, దేవయ్య, రైతులు పాల్గొన్నారు.

## ముగ్గురు నిందితులకు జైలుశిక్ష, జరిమానా

**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 22 :** బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన పూడురు తిరుపతి అనే వ్యక్తి 2021 జనవరి 15న అదే గ్రామానికి చెందిన పూడురి రాజేశం, పూడురి నర్సయ్య, పూడురి మల్లయ్యలు పాతకక్షలతో పాడి చేసి గాయపర్చారు. దీంతో బాధితుడి భార్య ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపర్చారు. కేసును విచారించిన న్యాయమూర్తి ఆర్. లావణ్య నిందితులకు ఆరు నెలల జైలుశిక్ష, ఒక్కోక్కరికి రూ.2200 చొప్పున జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసు నిందితులకు శిక్ష పడడంలో కృషి చేసిన ఏపిపి ఎం.రజిని, పోలీసులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

